

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,23 సెప్టెంబర్ 2025

8 పేజీలు


## గర్భస్థ శిశు లింగనిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

- గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన మరియు ప్రత్యేక నిఘా కార్యక్రమాలు చేపట్టాలి- కలెక్టర్ కీర్తి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గర్భస్థ శిశులింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం బొమ్మూరు కలెక్టర్ ఛాంబర్‌లో పిసిపిఎన్డిటి చట్టం అమలుపై వైద్య, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశమై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని..ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి స్కానింగ్ సెంటర్లు, ఆసుపత్రులపై డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాలని సూచించారు.లింగ నిష్పత్తి తక్కువగా నమోదైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నేటి సమాజంలో ఇంకా బాలికల పట్ల వివక్ష, నిర్లక్ష్యం కొనసాగుతుందని, పసిపాపల హత్యలు,గర్భంలోనే ఆడశిశువులనునాశనం చేసేప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళనకరమని కలెక్టర్‌పేర్కొన్నారు. బాలికలను సమానంగా గౌరవించకపోతే సుస్థిర సమాజ అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు.ప్రజల్లో అవగాహన కల్పించడం, చైతన్యం తీసుకునీ వొచ్చే విధంగా ప్రతికుటుంబం,ప్రతి గ్రామం,ప్రతి పాఠశాలలో బాలికల హక్కులపై అవగాహన పెంచేలా కృషి చేయాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఒక కుటుంబం,తద్వారా సమాజం మొత్తంఅభివృద్ధి చెందుతుందన్నారు.కాబట్టి గర్భస్థ శిశులింగ నిర్ధారణను అరికట్టి, బాలికలకు సమానహక్కులు కల్పించడంలో ప్రతిఒక్కరూ బాధ్యతగా

- తరువాయి 2లో..

## అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

- అధికారులకు జెసి ఆదేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్‌ఎస్) కార్యక్రమంలో అందిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయి పీజీఆర్‌ఎస్ కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది.ఈ కార్యక్రమంలో జేసీరాహుల్ మీనా,జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, డీపీవో రవికుమార్,కెఆర్సీసి ఎస్డీసీజి.రత్నమణిఇతర అధికారుల తో కలిసి హాజరై కాకినాడ చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజల నుంచిదరఖాస్తులను,అర్జీలను స్వీకరిం చారు. ఈఅర్జీలను ఆయాశాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు,కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు,పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్లస్థలాలు,భూమి వివరాలు ఆన్‌లైన్లో నమోదు,రీసర్వే,

- తరువాయి 2లో..

## దసరా ఉత్సవాలు ప్రారంభం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారు ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారు విల్లంబులు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.కాకినాడ సూర్యరావుపేట వేంచేసివున్న శ్రీ బాల త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో దసరా ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు అమ్మవారు విల్లంబులు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి, ఆలయ ఈవో వీర్రాజు చౌదరి,తెలుగుదేశం నాయకులు మోహన్ వర్మ తదితరులు అమ్మవారి తొలిదర్శనాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దసరా 11 రోజులు అమ్మవారి వివిధ రూపాల్లో దర్శనం జరుగుతుందన్నారు. చండీ హోమం,పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. దాతల సహకారంతో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశామన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పూర్తి సహకారం అందించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నేమాని సత్యనారాయణ, మల్లాడిరాజు, నాని, పాలిక సూర్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌లో పేదలకు ఉచిత అన్నదానం

జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** స్థానిక కాకినాడ రోడ్‌లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్‌కు ఈవారం జగ్గంపేట మండలం కాట్రావుల పల్లి గ్రామానికి చెందిన బిక్కిన సూర్యరావు అనసూయమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బిక్కిన శేషగిరిరావు(బాబి) ఆర్థిక సహాయం తో పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా

- తరువాయి 2లో..

## న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి

- న్యాయవాదుల డెత్ బెన్ఫిట్ ఫండ్ రూ.10లక్షలు కుటుంబానికి ఇవ్వాలి
- జూనియర్ న్యాయవాదులకు రూ.10వేలు చొప్పున 5 ఏళ్ళు ఇవ్వాలి
- న్యాయవాదులు అందరికీ రూ.10లక్షలు ఆరోగ్య బీమా కార్డులు ఇవ్వాలి
- ఐ.ఎల్.ఏ ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** న్యాయవాదుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.ఏ) ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. కాకినాడ బార్ అసోసియేషన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు ఐ.ఎల్.ఏ. నాయకులు ఫృద్వీరాజ్ తదితరులు డిమాండ్లతో కూడిన వినతి పత్రంను సమర్పించారు.

నిరసన కార్యక్రమంలో కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డెత్ బెన్ఫిట్ ఫండ్ కుటుంబాలకు రూ. 10లక్షలుఇవ్వాలని,న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఇండియన్స్ లాయర్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.ఏ)ఉమ్మడిజిల్లా అధ్యక్షులు టి.ఫృద్వీరాజ్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్రప్రభుత్వం, స్టేట్‌బార్ కౌన్సిల్ విఫలమయ్యాయని ఆరోపించారు.అదే విధంగా అర్హులైన న్యాయవాదులకు రూ. 10లక్షలు ఆరోగ్యబీమా కార్డులు మంజూరు చేయాలని,జూనియర్ న్యాయవాదులకు రూ. 10వేలు చొప్పున ఐదేళ్ళపాటు స్టైఫండ్ తక్షణం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఐ.ఎల్.ఏ. జిల్లా ఉపాధ్యక్షులు కోలా శ్రీహరిరావు మాట్లాడుతూ ప్రభుత్వం నోటరీ న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని, మ్యాచింగ్ గ్రాంటును విడుదల చేయాలని కోరారు. ఐఎల్ఏ జిల్లా మహిళా కన్వీనర్ డాక్టర్ వై.వసంతకుమారి మాట్లాడుతూ న్యాయశాఖ ఉద్యోగాలలో మహిళలకు రూల్‌ఆఫ్‌రిజర్వేషన్‌పాటించాలని కోరారు.ఈ కార్యకమ్రంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెక్కపల్లి వీరభద్రరావు, ఐ.ఎల్.ఏ. జిల్లా నాయకులు పిల్లి శ్రీనివాస్ గౌడ్,మంగంశివరామకృష్ణ, జె.వి. రమణ,ఎం.సరోజిని,బండి నరేంద్ర, నాగభూషణం,పంతగడ అప్పారావు,బి.వి.రమణ,చక్రవర్తి,అశోక్ ,అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# నాందీ ఫౌండేషన్‌తో నన్నయ ఎంఓయూ

- నాందీ ఫౌండేషన్‌తో ఎంఓయూ చేసుకున్న తొలి వర్సిటీ నన్నయ
- 22 వేల మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ప్రోగ్రామ్స్
- వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ



**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు నాందీ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సోమవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విసి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి, నాందీ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ నాంది ఫౌండేషన్ మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ తరఫున భారత దేశంలోని అతిపెద్ద, వేగంగా ఎదుగుతున్న సామాజిక రంగ సంస్థల్లో ఒకటి అని తెలిపారు. ఇది పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించబడి, ప్రస్తుతం 22 రాష్ట్రాలలో తన కార్యకలాపాలను మిలియన్ల సంఖ్యలో వెనుకబడిన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. 250 మందికి పైగా పూర్తి-కాల నిపుణులు, 6,000ం ఫ్రంట్‌లైన్ డెవలప్మెంట్ వర్కర్లు, మరియు స్థానికంగా శిక్షణ పొందిన బృందాల సహకారంతో యువత నైపుణ్యాభివృద్ధి, సుస్థిర వ్యవసాయం, బాలిక విద్య వంటి రంగాల్లో విస్తృతంగా పనిచేస్తుందని చెప్పారు. ఇది 36 గంటల నుండి 120 గంటల వరకు ఉండే శిక్షణా కార్యక్రమాల ద్వారా వెనుకబడిన వర్గాల యువతను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో నాందీ ఫౌండేషన్ ఎంవోయూ కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ అనేది మహీంద్రా & మహీంద్రా గ్రూప్ జూ= కార్యక్రమం కింద నాందీ ఫౌండేషన్ చేపట్టిన ప్రతిష్టాత్మక నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ ఎంవోయూ ద్వారా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల్లో విద్యార్థులకు ప్రయోజనం చేరుతుందన్నారు. విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాల్లోని సుమారు 22 వేల మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. కళాశాలలోని విద్యార్థులకు ఉచిత ఉపాధి డొమైన్ నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. సెల్ఫ్ అవేర్నెస్, మనీ మేనేజ్మెంట్, ప్రొఫెషనల్ కమ్యూనికేషన్, రెజ్యూమ్ ప్రిపరేషన్, గ్రూప్ డిస్కషన్, జాబ్ ఆపర్చునిటీస్, ఎఫెక్ట్ కమ్యూనికేషన్, పర్సనల్ గ్రోత్, ఇంటర్వ్యూ స్కిల్స్, పబ్లిక్ స్పీకింగ్ వంటి భవిష్యత్-ఆధారిత శిక్షణ అందిస్తారని చెప్పారు. విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులందరికీ ఈ ఎంఓయూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. నాందీ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో ఎంవోయూ కుదుర్చుకోవాడం ఆనందంగా ఉందన్నారు. దీనిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులకు ప్రయోజనకరంగా నాందీ ఫౌండేషన్‌కు చక్కని అవకాశం కల్పించిన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి ఎంవోయూ ఫలితాలను విద్యార్థులు అందుకొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఆచార్య బి. జగన్మోహనరెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆదిత్య యూనివర్సిటిలో నేషనల్ ఫార్మాకోవిజిలెన్స్ వీక్ వేడుకలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెంలో గల ఆదిత్య విశ్వవిద్యాలయం - ఫార్మసీ కళాశాలలో, నేషనల్ ఫార్మాకోవిజిలెన్స్ వీక్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-చాన్సలర్ ప్రొఫెసర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా పాల్గొన్న డా. ఆర్. శ్రీనివాస రావు, ప్రొఫెసర్, ఫార్మకాలజీ విభాగం & సభ్యుడు, ఫార్మాకోవిజిలెన్స్ యూనిట్ డా. బి. రూప,, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫార్మకాలజీ విభాగంబీ రంగరాయ మెడికల్ కాలేజీ, కాకినాడ మరియు డా. పిల్ల శ్రీ సూర్య దుర్గాదేవి, ఫార్మాకోవిజిలెన్స్ యూనిట్ , రంగరాయ మెడికల్ కాలేజ్, కాకినాడ గార్లను పరిచయం చేశారు. నిపుణులు "ఫార్మాకోవిజిలెన్స్ రిపోర్టింగ్ అండ్ ఫైలింగ్" పై అవగాహన కలిగించే అంశాలను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని డ్రగ్ సేఫ్టీ మానిటరింగ్, అనారోగ్యకరమైన ఔషధాలను నిషేధించే విధానం మరియు ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియాకి రిపోర్టింగ్ చేయు విధానంపై విలువైన జ్ఞానం పొందారు. అదనంగా, ప్రాక్టికల్ కేస్ స్టడీస్ ద్వారా ఫారమ్ నింపే విధానంపై శిక్షణ పొందారు. ఈ సమావేశానికి విచ్చేసిన నిపుణులుకు మరియు రంగరాయ మెడికల్ కాలేజ్ ఫార్మకాలజీ విభాగానికి ఆదిత్య విశ్వవిద్యాలయ యాజమాన్యం తరఫున డా.డి.సతీష్ కుమార్, డీన్, ఆదిత్య ఫార్మసీ కళాశాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలియజేసారు.

# రాజవొమ్మంగిలో విస్తృతంగా వాహన తనిఖీలు

- యువతకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్సై శివ కుమార్



**రాజవొమ్మంగి ,మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో పోలీసులు వాహన తనిఖీలు విస్తృతంగా చేపట్టారు. సోమవారం స్టానికి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఎస్సై శివకుమార్ సిబ్బందితో కలిసి వాహనాలు ఆపి రికార్డులను పరిశీలించారు. ఈ నెల 21 నుండి మావోయిస్టు వారోత్సవాలు సందర్భంగా వాహన తనిఖీలు చేపట్టడం జరిగింది. వాహన దారులు రికార్డులు వెంట తెచ్చుకోవాలని లైసెన్స్‌తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలి అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. యువతకు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్ప దంగా తిరుగుతున్న వ్యక్తులు కనిపించినట్లయితే తనకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమీక్ష



**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్:** పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రీ ఇంటెన్సిటివ్ రివిజన్ యాక్టివిటిస్‌పై బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఓలకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి లక్ష్మీ కుమారి, బిఎల్ఓలు వాకాడ శ్రీనివాసరావు, నక్కా సత్యనారాయణ, అప్పారావు, త్సలికి దొరబాబు, ప్రసాదరావు, శ్రీనివాసరావు, ఫణికుమార్, వెంకటేశ్వరరావు, ఖండవిల్లి బాబూరావు, పలువురు బిఎల్ఓలు పాల్గొన్నారు.

# "మీ కోసం పిజిఆర్ఎస్" వేదికలో 9 అర్జీలు స్వీకరించడం జరిగింది

- ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** మీకోసంలో నమోదు అయిన అర్జీ లని నిర్దేశ గడువులోగా అర్జీదారుల సమస్యలు సంతృప్తి చెందేలా పరిష్కరించాలనీ కొవ్వూరు ఆర్డీఓ రాణి సుస్మిత తెలియ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదికలో వచ్చిన అర్జీలను డివిజన్ పరిధిలోని అధికారులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రాణి సుస్మిత మాట్లాడుతూ, మీకోసం పి జి ఆర్ ఎస్ ద్వారా 9 అర్జీలు వచ్చాయని తెలియ చేశారు..ప్రజలకు అత్యంత చేరువగా సుపరిపాలన అందించడానికి వివిధ స్థాయిలలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక్రా+=ా ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్జీల పరిష్కారంలో ఏదైనా జాప్యం అయితే సంబంధిత జిల్లా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యలకు సత్వర పరిష్కార మార్గాలు చూపి, అర్జీలు మరలా ఫిర్యాదు చెయ్యకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లేకుండా చూడాలన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారుకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ దైవకుమార్, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైధిలి, ఎఎస్‌డబ్ల్యూఓ వాణి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# జీఎస్టీ తొలగింపుపై ఎల్ఐసి ఏజెంట్ల సంబరాలు

**- తణుకు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఏవోఐ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ స్వీట్లు పంపిణీ**
**- ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి తొలగింపు నిర్ణయంతో 40 కోట్ల మంది పాలసీదారులకు 14 లక్షల మంది ఏజెంట్లకు లబ్ది**



**పెరవలి, మేజర్ న్యూస్ :** ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా పోరాటాల ఫలితంగా ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి తొలగింపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకుందని ఎల్ఐసి ఏవోఐ జోనల్ జనరల్ సెక్రెటరీ పి ఎల్ నరసింహారావు అన్నారు. సెప్టెంబర్ 22 వ తేదీ సోమవారం తణుకు ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి తొలగించినందుకు సంబరాలు చేసి కేకు కట్ చేసి ఏజెంట్లకు పాలసీ దారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017 జులై 1వ తేదీ నుండి ఎల్ఐసి పాలసీ ప్రీమియంలపై అమలవుతున్న ఈ జీఎస్టీ తగ్గించాలని గల్లీల నుండి ఢిల్లీ దాకా ఎల్ఐసి ఏవోఐ చేసిన పోరాట ఫలితమే ఈ జీఎస్టీ తగ్గింపు అని వారన్నారు. జిఎస్టి తగ్గింపు పేద మధ్యతరగతి వారికి చిన్న పాలసీదారులకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని వారు అన్నారు. ఈ జీఎస్టీ తగ్గింపు నేటి నుండి వర్తిస్తుందని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానాన్ని తీసుకురావడం వల్ల సాధారణ పాలసీలపై 4.5%, 2.5%, హెల్త్ పాలసీల పై 18%, టెర్మ పాలసీలపై 18% జిఎస్టిని గతంలో వసూలు చేసేవారని ఇది పాలసీదారులకు అందరికీ భారంగా ఉండటం పాలసీల అమ్మకాలకు ప్రతిబంధకంగా మారడంతో ఎల్ఐసి ఏవోఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాలు వద్ద ధర్నాల నిర్వహించిందని తదుపరి హైదరాబాదులోని ఐఆర్డీఏ కార్యాలయం ముందు, ముంబైలో ఎల్ఐసి సెంట్రల్ ఆఫీస్ కార్యాలయం ముందు, ధర్నాలు చేసిందని న్యూఢిల్లీలోని ధర్నా చౌక్‌లో ధర్నాలు చేసి దేశవ్యాప్తంగా పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు అందించిందని దాని ఫలితంగా వివిధ పార్టీలకు చెందిన పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలను ప్రస్తావిస్తూ ఇన్సూరెన్స్ పాలసీలపై జిఎస్టి తీసివేయాలని కోరారు అని అన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి చొరవతో అన్ని పార్టీలకు చెందిన పార్లమెంటు సభ్యుల చొరవతో కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు జీఎస్టీ తీసివేయాలనే మంచి నిర్ణయాన్ని తీసుకుందని ఇది ఎల్ఐసి పాలసీదారులకు చాలా శుభ పరిణామం అని అన్నారు. ఈ జిఎస్టి విధానం వల్ల సుమారు 40 కోట్ల మంది పాలసీదారులకు భారంగా ఉంది అని అదేవిధంగా పాలసీలు సేకరించడంలో అధిక ప్రీమియం వల్ల ఏజెంట్లు పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఎల్ఐసి చైర్మన్ ని, నితిన్ గడ్కరీ ని, ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్ ని ఎల్ఐసి ఏవోఐ ప్రతినిధులు పలుమార్లు కలిసి ఏజెంట్ సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వడం ద్వారా ఈ జిఎస్టి తొలగింపు సాధ్యమైందని మిగిలి ఉన్న ఏజెంట్ సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అందుకు ఏజెంట్లు అందరూ కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తణుకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కే ఎస్ రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ జి దుర్గాప్రసాద్, తణుకు ఎల్ఐసి ఏఓఐ గౌరవాధ్యక్షులు సత్తి పాండురంగారెడ్డి, ఎల్ఐసి ఏవోఐ అధ్యక్షుడు సలాది ఉదయభాస్కరరావు, కార్యదర్శి మడిచర్ల రవిరామకృష్ణ, ట్రెజరర్ రామ్ ప్రసాద్, ఏజెంట్స్ యూనియన్ నాయకులు రామనాథ్, ఎస్వీఎల్ నరసింహారావు, దత్తి కృష్ణవేణి, సుందర్రావు, రమణమూర్తి, పోలిశెట్టి శ్రీనివాస్, వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్స్‌లో పోషన్ మహా కార్యక్రమం



**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు, మల్లేశ్వరం, ఖండవల్లి, పెరవలి, ఉసులుమర్రు గ్రామాలలో అంగన్వాడి సెంటర్లలో సెప్టెంబర్ 22వ తేదీ సోమవారం పోషన్ మహా కార్యక్రమాలు నిర్వహించారు. ఉసులుమర్రు గ్రామంలో 53, 54, 55 అంగన్వాడి సెంటర్లలో ఫోషన్ మహా కార్యక్రమం అంగన్వాడి టీచర్లు ఆయాలు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రీస్కూల్ పిల్లలందరి పేరెంట్స్ ని పిలిచి అంగనవాడి సెంటర్లలో ఎటువంటి ఆక్టివిటీస్ చేస్తున్నారో పిల్లల యొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించాము అన్నారు. ఫ్లాష్ కార్డులతో, స్టోరీ బుక్స్‌తో, ఏ యాక్టివిటీస్ చేస్తున్నామో అనేది అంగన్వాడి స్కూల్ కి వచ్చే పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది అన్నారు. ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లల తల్లిలకు కూడా కౌన్సెలింగ్ ఇచ్చాము అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గోవిందపురంలో మ్యాజిక్ డ్రైన్లకు శంకుస్థాపన చేసిన నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గోవిందపురం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 38 లక్షల రూపాయలతో మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం కోసం సోమవారం నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరిగింది. అనంతరం గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వర రావు,అధ్యక్షతన నిర్వహించిన సభలో నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం అందించాలంటే ఒక జ్యోతుల నెహ్రూ వల్లే సాధ్యమని ఈరోజు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తూనే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైన్లు మౌలిక వసతులు కల్పిస్తుందని దీనికి మనందరం చంద్రబాబుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. నియోజవర్గంలో గోవిందపురం నుంచి మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం ప్రారంభిస్తున్నామని గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించే చర్యలు కూడా చేపడుతున్నామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూడా నియోజకవర్గంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నామని ముఖ్యంగా పెళ్లి కానుక పేద పిల్లల మోములో చిరునవ్వులు చిందించే విధంగా అందిస్తున్నామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ఎంపీటీసీ సామి దాల జానకి, కొల్లు బాబురావు, గొట్టిముక్కల నాని రాజు, హనుమంతు పద్మనాభం, కొల్లు రామకృష్ణ, రామిరెడ్డి ఏసు ధర్మరాజు, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ, ఉపాధిహామీ ఈసీ, ఏపీవో, సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ వంగా గీతకు కృతజ్ఞతలు తెలిపిన ఎల్ఐసి ఏజెంట్లు

**- ఎల్ఐసి ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టి రద్దుపై హర్షం**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు జీవిత భీమా మరియు ఆరోగ్య పాలసీలపై జిఎస్టి రద్దు చేసిన సందర్భంగా పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ మెయిన్, మరియు కాకినాడ బ్రాంచ్ ల నుంచి ఎల్.ఐ.సి ఏజెంట్లు మాజీ పార్లమెంట్ సభ్యులు వంగా గీతా విశ్వనాధ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... గత పదకొండు సంవత్సరాలుగా ఎల్.ఐ.సి. ప్రీమియంపై జి ఎస్ టి ని రద్దు చేయమని ఆల్ ఇండియా లియాఫి ఆధ్వర్యంలో.. డిమాండ్ చేస్తున్నా దున్నపోతుపై వర్షం మాదిరిగా కేంద్ర ప్రభుత్వం ఖాతరు చేయలేదని, ఈ సమస్యను అప్పట్లో ఎంపీ గా వున్న వంగా గీతా విశ్వనాధ్ కు ఆల్ ఇండియా లియాఫి నాయకులు విన్నవించడంతో ఆమె పార్లమెంట్ లో ప్రస్థావించడం, మరియు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఎల్.ఐ.సి. చైర్మన్ ను కలిసి దేశంలో ఉన్న సుమారు 30 కోట్లమంది పాలసీ దారులు జిఎస్టి వల్ల ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారో వివరించడం జరిగిందన్నారు. ఆ కృషి ఫలించి నేడు జిఎస్టి రద్దు కావడం దేశం యావత్తు పాలసీదారుల కళ్ళల్లో ఆనందానికి కారణమైన కారణంగా... నేడు కాకినాడలో వంగా గీతా విశ్వనాధ్ ను కలిసి కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.సి రాజమండ్రి దివిజినల్ అధ్యక్షులు రావుల మాధవరావు, డివిజనల్ ట్రెజరర్ పి.రెడ్డమ్మ, పిఠాపురం బ్రాంచ్ ఏజెంట్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎల్.రామకృష్ణ, కె.వి.వి సత్యనారాయణ, ట్రెజరర్ కె.రాంబాబు, పెద్దాపురం బ్రాంచ్ ఉపాధ్యక్ష కార్యదర్శులు ఎస్.గోపి, ఎస్.వి.వి.సత్యనారాయణ, కాకినాడ సి ఏ బి బ్రాంచ్ అధ్యక్షులు పి.ప్రసాద్, కాకినాడ మెయిన్ బ్రాంచ్ అధ్యక్షులు వంగా త్రిమూర్తులు, మొదలగు వారు పాల్గొన్నారు.

## యర్రవరంలో ఐసిడిఎస్ పోషణ మాసం..




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలం మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్తిపాడు ప్రాజెక్టు ఆధ్వర్యంలో యర్రవరం సెక్టార్ నందు సోమవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినుల తండ్రులతో బైక్ లపై పోటీ నిర్వహించారు. విజేతలకుబహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతూ ప్రధానంగా స్థూలకాయ నివారణ చెక్కరమరియు నూనె వినియోగంపై అవగాహనచేపట్టామన్నారు. బాల్య దశ సంరక్షణ శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లపై అవగాహన గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది అని తల్లిదండ్రులకు సూచించామన్నారు. పోషణ మరియు సంరక్షణలో పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్యం అని తెలిపారు. చిన్నారులకు పోషక విలువలు గల ఆహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ రవికుమార్ వర్మ, గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు,టీడీపీ నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని,పంచాయతీ కార్యదర్శి వర్మ,సెక్టార్ సూపర్వైజర్ జి చక్రవేణి,అంగన్వాడీ టీచర్స్ ఎస్ ఎల్ వి నాగమణి, పి అనంత, ఎన్ అమ్మాజీ, పి చంద్రావతి, కే బుజ్జమ్మ , హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ ఫౌండేషన్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా సేవలు - డాక్టర్ రావు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సీనియర్ సభ్యులు లంక సాయిబాబు రోటరీ ఫౌండేషన్ కు 100 డాలర్‌ల విరాళం తాలూకు చెక్కును ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు చేతుల మీదుగా క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అందజేశారు. డాక్టర్ ఎస్.వి.ఎస్. రావు మాట్లాడుతూ రోటరీ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సేవలను అందిస్తోందని చెప్పారు. ప్రతి సభ్యుడు 100 డాలర్ల చొప్పున రోటరీ ఫౌండేషనుకు విరాళం అందించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోటరీ క్లబ్బుల ద్వారా సమాజానికి శాశ్వత ప్రాజెక్టులను నిర్మించి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. రోటరీ ఫౌండేషన్ కు వెయ్యి డాలర్లు అందజేసిన సభ్యునికి పిహెచ్‌ఎఫ్ అనే ప్రత్యేక సభ్యత్వం కలిగిన పిన్నుతో పాటు సర్టిఫికెట్ కూడా అంతర్జాతీయ రోటరీ సంస్థ నుండి అందజేయపడుతుందని డాక్టర్ రావు వివరించారు. ఫౌండేషన్ సేకరించిన నిధుల ద్వారా పోలియో మహమ్మారిని ప్రపంచవ్యాప్తంగా నిర్మూలించిన ఘనత రోటరీకే దక్కుతుందని చెప్పారు. అయితే రెండు దేశాలలో పోలియో లక్షణాలు ఇటీవల కనిపించడం ద్వారా వాటిని కూడా సమూలంగా నిర్మూలించాలన్న దృఢ సంకల్పంతో రొటేరియన్లు ప్రతి ఏటా పోలియో వ్యాక్సిన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని డాక్టర్ రావు గుర్తు చేశారు. రోటరీ ఫౌండేషన్కు ప్రతి ఒక్కరూ విరాళాన్ని అందచేయవచ్చని, ఈ విషయాన్ని రొటేరియన్లు గుర్తించాల్సిందిగా సూచించారు. మిత్రుల ద్వారా కూడా ఫౌండేషన్కు విరాళాలను సమకూర్చాల్సిందిగా కోరారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్‌లో చాలామంది సభ్యులు పీహెచ్‌ఎఫ్ సభ్యత్వం పొందటం గర్వకారణంగా ఉందని డాక్టర్ రావు చెప్పారు.

రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ క్లబ్బులోని సభ్యులు ప్రతి ఒక్కరూ వంద డాలర్ల చొప్పున విరాళాన్ని అందించాల్సిందిగా కోరారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ డిడక్షన్ వ్యాన్ నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న మహిళలను క్యాన్సర్ బారిన పడకుండా రక్షించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ ప్రాజెక్టుకు చైర్మన్గా డాక్టర్ రామకృష్ణ వ్యవహరిస్తున్నారు అని చెప్పారు. ఫౌండేషన్ ద్వారా లభించిన మ్యాచింగ్ గ్రాంట్‌తో ఈ క్యాన్సర్ డిడక్షన్ వ్యాన్‌ను సమకూర్చామని వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ చక్రవర్తి, అసిస్టెంట్ గవర్నర్ అప్పసాని కృష్ణకుమారి శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత జి.శ్యామ్, బ్లడ్ బ్యాంకు కమిటీ చైర్మన్ డాక్టర్ నవీన్ ముత్త, కార్యదర్శి మాచారెడ్డి, ఆర్.ఎ.సి. కమిటీ చైర్మన్ చిరంజీవి రెడ్డి, చోడిశెట్టి పద్దరాజు, లంక సాయిబాబు, భూపేంద్ర, మాజేటి పవన్, ధర్మారెడ్డి, బదిరెడ్డి వెంకన్న, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ స్థలాల కబ్జాపై ఫిర్యాదు

**- తక్షణమే తొలగించాలని డీసీ డిమాండ్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** అధికారుల నిర్లక్ష్యంతో ఇరిగేషన్ స్థలాలు కబ్జా గురవుతున్నాయని తక్షణమే ఆక్రమణలో ఉన్న ఇరిగేషన్ స్థలాలను స్వాధీనం చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోనసీమ జిల్లా సాగునీటి సంఘాల కమిటీ వైస్ చైర్మన్ కరుటూరి నరసింహారావు డిమాండు చేశారు. ఆమెరకు తగు చర్యలు తీసుకోవాలని ఆత్రేయపురం ఎంపీడీవో బి.కే.ఎస్.ఎస్. రామన్‌కు ఫిర్యాదు చేశారు. ఆత్రేయపురం కాలువ రేవు, లొల్ల లాకుల మధ్య ప్రధాన కాలువ వెంబడి ఇరిగేషన్ స్థలంలో ఏర్పాటుచేసిన బ్రాంది షాపుతోపాటు ఇతర ఆక్రమణలు తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు కాపీని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు, ఇరిగేషన్ ఎస్సీ ఇతర అధికారులకు పంపినట్లు తెలిపారు. సోమవారం పత్రికా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఇరిగేషన్ స్థలంలో బ్రాంది షాపు ఏర్పాటు చేస్తుంటే ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో పాటు ఆక్రమిత స్థలంలో నిర్మించిన బ్రాందీ షాపుకు పంచాయతీ అధికారులు



డోర్ నెంబర్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఈ కట్టడం ఆనుకొని ఇటీవల యదేచ్ఛగా ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. ఇరిగేషన్ స్థలాల ఆక్రమణతో బొబ్బర్లంక రావులపాలెం ఆర్ అండ్ బి రోడ్డుపై నిత్యం రద్దీగా ఉండే వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత






**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ &పి.జి.కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం వారోత్సవాలలో రెండవ రోజు సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి భాగంగా,నగర పాలక ప్రాథమిక పాఠశాలదుమ్ములపేటలో ప్రత్యేకంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ఎంతో ఉత్సాహం, నిబద్ధతతో పాల్గొని పలు రకాల పర్యావరణ హిత మొక్కలను నాటారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోషల్ ఫారెస్ట్ రెంజ్ ఆఫిసర్ బి.ఎస్.పద్మజ మాట్లాడుతూ, మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత. పచ్చదనం పెంపొందించడం వలన వాతావరణ సమత్యులత కాపాడబడటమే కాకుండా భవిష్యత్తు తరాలకు శుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుంది అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలి. ఒక్కో విద్యార్థి ఒక్కో పౌరుడు ఒక మొక్కను నాటి దాన్ని రక్షిస్తే మన సమాజం పచ్చగా మారుతుంది అని ప్రేరణాత్మకంగా సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ధర్మరాజు, ఆల్ ఈజ్ వెల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కిషోర్‌కుమార్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, చిన్నబాబు, అటవిశాఖ సిబ్బంది ఆర్. శివప్రసాద్, షేక్ సుబాని, ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్తకేసరి శ్రీనివాసరావు మరియు పెద్ద సంఖ్యలో ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ తరహా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తృతంగా నిర్వహించడానికి ఎన్.ఎస్.ఎస్. యూనిట్ సంకల్పం వ్యక్తం చేసింది.

# జగన్మోహిని కేశవస్వామి ఆలయ చైర్మన్‌గా నాగేశ్వరరావు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ చైర్మన్‌గా కూటమి నాయకులు మెర్ల నాగేశ్వరరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువడ్డాయి. సభ్యులుగా అత్తిలి వెంకటేశ్వరరావు, దూలం విష్ణుమూర్తి, మెర్ల ఉదయభాస్కర్, ఏ.వి.వి. సత్యనారాయణ ప్రసాద్, ఉమ్మడిశెట్టి తులసి పార్వతి, కుడిపూడి అంకాలమ్మ, జగతా దుర్గా భవాని, బుడ్డిగ రామలక్ష్మి, పల్లేటి నరసయ్య, మానుపాటి లోవ నియమితులయ్యారు. అలాగే సమయమంతుల మాతంశెట్టి వారి అన్నదాన సత్రం చైర్మన్ గా వరద శేషావతారం నియమితులయ్యారు. సందర్భంగా చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం సహకారంతో ఆలయ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటానని చెప్పారు. చైర్మన్‌గా తనను నియమించినందుకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ రావుకు, కూటమి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

**- సంప్రదాయ పండగలను భావి తరాలకు అందించాలి**
**- చిందేసిన విద్యార్థులు**
**- ఆకట్టుకున్న దుర్గమ్మ అవతారాలు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం తోటపల్లి శ్రీ ఆదిత్య చైర్మన్ వెంకట్, ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దసరా ఉత్సవాలు పురస్కరించుకుని దుర్గమ్మ అవతారాల వస్త్ర ధారణతో విద్యార్థులు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మల్లికా, నాగజ్యోతి, సంధ్య, ప్రసన్న, జ్యోత్స్న, ఖాసీం, శ్రీనివాస్, అప్పాజీరావు, దివ్య, వాసవి శివాని, వెంకటలక్ష్మి, నమ్రత, రమాదేవి,శివాదేవి, శ్రీను, ఇమాన్సి, జయంతి తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- అధికారులకు అదనపు కమిషనర్ సుధాకర్ ఆదేశాలు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం కల్పించాల్సిందిగా కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కే.టి.సుధాకర్ అధికారులుఆదేశించారు. సోమవారం ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు మునిసిపల్ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో ఇద్దరు పౌరులు ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలియజేశారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.మొత్తం 14కి పైగా సమస్యలపై వినతులు అందగా, వాటిపై సుధాకర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కరించిన ఫిర్యాదుల వివరాలు ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ. పి.వెంకట్రావు, ఎంహెచ్‌ఓ డా. పృథ్వీచరణ్, ఈ.ఈ.లు కామేశ్వరరావు, మాచిరాజు, ఏసీపీ శ్రీధర్, మేనేజర్ సీతారాం, అకౌంటెంట్ రామశాస్త్రి, ఆర్వో సిరీస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఉర్లాకులపాడు పంచాయితీ ఏర్పాటు చేయాలి

**– ఐటీడీఏ గ్రీవెన్స్‌లో గిరిజనులు వినతి**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి మండలంలో మారేడిబాక పంచాయతీని రెండు పంచాయతీలు విడదీసి, ఉర్లాకులపాడు పంచాయితీ కొత్తగా ఏర్పాటు చేయాలని ఆ మండలానికి చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు గణజాల తాతారావు, కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, కోసూరి మల్లిరెడ్డి తోపాటు వందమంది గిరిజనులు విజ్ఞప్తి చేశారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈ మేరకు వారు దరఖాస్తు సమర్పించారు. మారేడుబాక పంచాయతీ లోతట్టు ప్రాంతంలో దూరంగా ఉండడంవల్ల ఉర్లాకులపాడు తదితర గ్రామాల ప్రజలకు అసౌకర్యంగా ఉందని, కాబట్టి ప్రజలకు చేరువలో ఉండేలా ఉర్లాకులపాడు పంచాయతీ కొత్తగా ఏర్పాటు చేయాలని వారు ఐటిడిఏ పిఓకు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి, కొత్త పంచాయతీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్ వారికి హామీ ఇచ్చారు. కాగా స్థానిక ఐటిడిఏ సమావేశపు హాలులో వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్, ఏపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ వారం సుమారు 98 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు.

తాను పూర్తిగా రెండు కాళ్లు పనిచేయని వికలాంగుడనని తనకు మూడు చక్రాల బ్యాటరీ వాహనం మంజూరు చేయాలని అడ్డతీగల మండలం ఎల్లవరం గ్రామానికి చెందిన ఆకుల రవి దరఖాస్తు సమర్పించారు. మారేడుమిల్లి మండలం పుల్లంగి పంచాయతీ అద్దరివలస నుండి పుల్లంగి గ్రామాల మధ్య సుమారు 800 మీటర్ల రోడ్ ఏర్పాటు చేయాలని పుల్లంగి పంచాయతీ సర్పంచ్ వి.జార్జి బాబు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం పందిరిమామిడి – చవిటిదిబ్బల గ్రామాల మధ్య గుంజుగూడెం గ్రామంలో సుమారు 6 కిలోమీటర్ల రహదారి మొత్తం పాడైపోయిందని, ఆరు కిలోమీటర్లు కొత్త రోడ్డు ఏర్పాటు చేయాలని వాడపల్లి పంచాయితీ సర్పంచ్ అన్నిక పండమ్మ, కత్తుల లచ్చిరెడ్డి, కత్తుల మూర్తి రెడ్డి, పుటల అబ్బులు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ఇసుకపట్ల గ్రామంలో 100 కుటుంబాలకు త్రాగునీటికి సంబంధించిన 25 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని విండెల సూర్య కుమార్, అన్నిక రామకృష్ణ, కడబాల విజయలక్ష్మితో పాటు వందమంది గిరిజనులు దరఖాస్తు సమర్పించారు. వై.రామవరం మండలం సిరిమెట్ల పల్లి, వెదుర్లపల్లి రెండు గ్రామాలకు ఆది కర్మయోగి ప్రోగ్రాంలో కొండ రెడ్లను ఆది కర్మయోగి గ్రామాలుగా కలపాలని, అదేవిధంగా వై.రామవరం మండలంలో పశువులకు త్రాగునీటి తొట్టెలు ఏర్పాటు చేసామని, వాటికి బిల్లులు మంజూరు చేయాలని, అదేవిధంగా 2024–2025 సంవత్సరాలలో మంజూరైన గృహాలు వేగవంతంగా పూర్తి చేయాలని వై.రామవరం మండలం వైస్ ఎంపీపీ ముర్ల జోగిరెడ్డి, పల్లాల లచ్చిరెడ్డి, పల్లాల చిన్న లచ్చిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీపట్నం మండలం డి.ఎన్.పాలెం నుండి ములకలగూడెం గ్రామాల మధ్య 3.1/2 కిలోమీటర్లకు బీటి రోడ్డు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పాముగండి డిఎన్ పాలెం గ్రామాల మధ్య మూడు కిలోమీటర్లకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని సర్పంచ్ మిర్తివాడ పోసిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ముసురుమిల్లి నుండి పాముగండి అదేవిధంగా వెలగపల్లి దొనలంక గ్రామాల మధ్యలో ఏడు కిలోమీటర్లకు బీటి రోడ్ ఏర్పాటు చేయాలని కె.లచ్చన్న దొర, కడ్ల శివారెడ్డి, మూలుగుల శ్రీనివాసరావు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెనుకబడిన కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలి




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో బాగా వెనుకబడిన కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా అందరం కృషి చేయాలని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీవీఎల్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో పీ4 బంగారు కుటుంబాలు ప్రోగ్రాం ద్వారా మాస్టర్ ట్రైనర్ల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ముఖ్య ప్రణాళికల అధికారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పివిఎల్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పి4 బంగారు కుటుంబాలు ద్వారా పేదరిక నిర్మూలన అరికట్టే విధంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. పి4 బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దే విధంగా ప్రతి మండలం నుండి మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈనెల 24, 25 తేదీలలో మండల స్థాయి శిక్షణ తరగతులు పీ4 పై ఇవ్వడం జరుగు తుందన్నారు. అదేవిధంగా పీ4 ప్రోగ్రాం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, రంపచోడవ రం సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీదేవి, మాస్టర్ ట్రైనర్లు, స్వర్ణాంధ్ర టీం సభ్యులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకి జీవనోపాధి కల్పించిన చేయూత



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పొడగట్లపల్లి గ్రామానికి చెందిన ఎల్లా సత్యనారాయణ అనే నిరుపేద రైతు రెండు గేదెలతో పాడి చేసుకుంటూ జీవితాన్ని కొనసాగిస్తున్నాడు 20 రోజుల క్రితం ఆ గ్రామంలో దొంగలు చొరబడి రెండు గేదెలను దొంగలించి రవాణా చేయడం తదుపరి పోలీసు వారికి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. గేదెలను దొంగలించిన రోజు నుండి రైతు కుటుంబం మొత్తం బెంగతో ఎటువంటి ఆహారం స్వీకరించకుండా బాధతో ఉండటం గమనించిన స్థానికులు చేయూత సంస్థ అధ్యక్షులు రవి దృష్టికి తీసుకుని రైతు కోసం విచారణ చేపట్టగా ఇటీవల కొడుకుని ఒక ఆక్సిడెంట్‌లో కోల్పోయి కుటుంబ బాధ్యతను భుజాన వేసుకుని ఉన్న తన పాడి వ్యవసాయంతో నెట్టుకుని వస్తున్నట్లు, గేదెలను దొంగలించిన బాధలో మానసికంగా ఇబ్బంది పడినట్లు గుర్తించి వారికి చేయూత సంస్థ సభ్యుల ఆర్థిక సహకారంతో సుమారు లక్ష 25 వేలు ఖరీదు చేసే పాడి గేదెను కొనుగోలు చేసి ఆ రైతు జీవనోపాధికి అండగా నిలిచారు. చేయూత సంస్థ అధ్యక్షులు రవికుమార్ కార్యదర్శి అలీమ్, ఆర్థిక కార్యదర్శి చింతా నారాయణమూర్తి, సహాధ్యక్షులు భాష, సుబ్బారావు శాంతి సత్య కీర్తి వాణి అంగడి లక్ష్మి, అంబటి కిషోర్ ఆధ్వర్యంలో రైతుకి పాడి గేదెను ఇచ్చి, కుటుంబానికి రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు రైస్ బ్యాగులను అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు చేయూత సంస్థ సేవలను అభినందించి ఒక రైతు కుటుంబానికి అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## హద్దులు మీరితే కఠిన చర్యలు

**– డిఎస్పి సుంకర మురళి**
**– ర్యాలిలో పోలీసులు అవగాహన సదస్సు**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** నాయకులు సినీ హీరోలపై అభిమానంతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వివాదాస్పద డైలాగులు ప్రచురిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తపేట డిఎస్పి సుంకర మురళి అన్నారు. సోమవారం ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామ సచివాలయం వద్ద జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా ఆదేశాలు మేరకు అవగాహన సదస్సు నిర్వహించారు. డి.ఎస్.పి సుంకర మురళీమోహన్ మాట్లాడుతూ తమ బిడ్డలపై తల్లిదండ్రులు ఎన్నో కలలు కంటారని కానీ కొందరు యువత కుటుంబ పెద్దల మాటలు పట్టించుకోకుండా చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని అన్నారు. గంజాయి అక్రమ రవాణా, సేవించడం సైబర్ నేరాలు వివాదాస్పద ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే శాఖా పరంగా తీసుకునే చర్యలు. నేరాలు మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో రూరల్ సిఐ విద్యాసాగర్. ఎస్సై ఎస్ రాము పలు అంశాలపై అవగాహన కల్పించారు. ర్యాలీ గ్రామంలో కుల మతాలు, హీరోల పేరుతో రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. గంజాయి, డ్రగ్స్ ను యువత విచ్చలవిడిగా వినియోగిస్తూ జీవితాలను నాశనం చేసుకోకుండా సక్రమార్గంలో నడిచి మెరుగైన సమాజం తోడ్పడాలని సూచించారు. గ్రామంలో గంజాయి సేవిస్తున్న చాలామంది యువతపై పై గతంలో కేసులు నమోదు అయ్యి ఉన్నాయని మరలా పట్టుబడితే పీడీ యాక్ట్ అమలు చేస్తామన్నారు. మహిళలపై అనుచితంగా వ్యవహరించడం వంటి సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ఉన్న ర్యాలీ గ్రామ పేరు, ప్రఖ్యాతలను మరింతగా ఇనుముడింపజేసేందుకు ర్యాలీ గ్రామస్తులు యువత కృషి చేయాలని సైబర్ నేరాలు అధికంగా ఉన్నాయని మోసాల బారిన పడకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. గ్రామాలలో పోలీస్ శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేసిందని నేరాలు దొంగతనాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దూరి సుబ్బారావు, పెండెం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కనక దుర్గ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** హిందూ సంప్రదాయంలో వున్న ప్రాధాన్యత గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అందరు ఎంతో భక్తి శ్రద్ధలతో, అంతకు మించిసంబరంగా జరుపుకొనే దుర్గ నవరాత్రులు వచ్చేసాయి. అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు జరిగే నవరత్నాలలో అమ్మవారి స్మరణ మర్మోగిపోతుంది. శరత్కాలంలో వచ్చిన పండుగ కాబట్టి శరన్నవ రాత్రులు అనిపిలిస్తారు.
ఈ నవరత్నాలలో ఒకొక్క రోజు ఒకొక్క అవతారంలో దర్శనమిచ్చే అమ్మవారు బాలికగా బాలత్రిపుర సుందరిగాతొలిరోజుదర్శనం ఇచ్చారు. అక్కట్టుకునే మోముతో ముద్దుగారే బాలికగా లోక కళ్యాణం కోసం అవతరించిన బాల త్రిపుర సుందరి మనిషి శరీరంలో ఉన్న జాగృత, స్వప్న, శుషుప్తి గుణాలకు అదిదేవతగా పేర్కొంటారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో కనకదుర్గ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. మొదటిరోజు అమ్మ వారు బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనం ఇచ్చారు. అమ్మ వారికీ కుంకుమ పూజ, పాలాభిషేకం ఇతర పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనక దుర్గ యూత్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# సంకల్పానికి మించిన బలం లేదు





**- పరిపూర్ణానంద స్వామీజీ**
**- ఘనంగా ప్రారంభమైన శ్రీ పీఠంలోని 3వ మహాశక్తి యాగం**
**- 1000 కోట్ల కుంకుమార్చన పూర్తి చేయాలని ఆశయం**
**- 100 కోట్ల కుంకుమార్చన మొదటి రోజు కార్యక్రమానికి భారీ స్పందన**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంకల్పానికి మించిన బలం లేదని పరిపూర్ణానంద స్వామి అన్నారు. “మహాశక్తి యాగం” లో భాగంగా ప్రతీ రోజూ అమ్మవారి ధ్యానంతో భక్తులు పూజలు చేయాలని పరిపూర్ణానంద స్వామి అన్నారు. కాకినాడ శ్రీ పీఠంలో జరుగుతున్న “మహాశక్తి యాగం” కార్యక్రమం సోమవారం ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళలు కుంకుమార్చనలో శ్రద్ధగా పాల్గొన్నారు. మొదటి రోజు శ్రీపీఠంలో వేంచేసియున్న ఐశ్వర్యంబికా అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. అన్న సూక్త, హెూమంలను వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ నిర్వహించారు. తొలి రోజు సుమారు 15 వేల మందికిపైనే మహిళా భక్తులు హాజరయి అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని శ్రీ పీఠంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా భారీ ఏర్పాట్లు నడుమ మహా శక్తి యాగం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 11 రోజుల పాటు జరగనున్న మహాశక్తి యాగంలో భాగంగా ఏడు రోజుల్లోనే 100 కోట్ల కుంకుమార్చన పూర్తికానుందని తెలిపారు. 1000 కోట్ల కుంకుమార్చన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. కోటి మందికి భోజనం పెట్టాలి వెయ్యి కోట్ల కుంకుమార్చన చేయాలి అని సంకల్పిస్తు న్నాను అన్నారు. నేరుగా పూజలో పాల్గొన లేని వాళ్లు లక్షల మంది ఆన్‌లైన్‌లో పాల్గొం టున్నారన్నారు. 36 వేల మంది రిజిస్ట్రేషన్లు చేయించుకున్న సరే అందరూ ఈపూజా కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. అర్చన చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న వారం దరికీ స్వయంగా కంకణాన్ని తానే ఇస్తాను అన్నారు. మా అమ్మగారి సంకల్పంతో వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. 3,200 మంది సేవకులు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారన్నారు. కుంకుమార్చన ఒక తపస్సులో చేయాలని, ఎన్ని కష్టాలు పడినా జీవితంలో సంకల్పానికి మించిన బలం లేదన్నారు. ఈనెల 29వ తేదీన జరిగే “త్రికోటి మహా సరస్వతీ పూజ” వేల మంది విద్యార్థులతో ఉచితంగా చేయించేందుకు విస్తృత ఏర్పాటు చేస్తున్నామ న్నారు. ఈ 11 రోజులు అకుంటిత దీక్షతో అమ్మవారిని ప్రార్థించాలని స్వామి పిలుపునిచ్చారు. చైత్రమాసంలో వచ్చేది వసంత నవరాత్రులు ఇలా సంవత్సరంలో మూడు నవరాత్రులు వస్తాయి. ఈ మూడు కూడా మూడు మహా శక్తుల యొక్క ఆవిర్భావం. వసంత నవరాత్రులో సరస్వతీ శక్తి అంటే జ్ఞానాన్ని ఇచ్చే శక్తి. వారాహి నవరాత్రులో గుప్త నవరాత్రులు. అప్పుడు వర్షాలు పడతాయి. వర్షం అంటే లక్ష్మీదేవి. వర్షం పడితేనే ఈ సృష్టి. వర్షం లేకపోతే మొత్తం ఎండి పోతుంది. సృష్టి ఏదైతే ఉందో అదిలక్ష్మి. అదిలక్ష్మి సంపదకి సంకేతమై నటువంటి నవరాత్రులు ఇది ఉందే ఇది సకలాన్ని చుట్టబెట్టగలిగే మహాశక్తిని ఆవిర్భవింపచేసుకు నేటువంటి మహాశక్తి. నవరాత్రులు మొదటిది చైత్రమాసంలో జరిగే వసంత నవరాత్రి అది సరస్వతీ దేవి యొక్క జ్ఞానాన్ని ఆవిష్కరించుకునే శక్తి. అప్పుడు మనం సంకల్పం తీసుకుని 11 రోజులు దీక్ష చేసి శ్రీపీఠంలో జరిగే ఆ వసంత నవరాత్రిలో పాల్గొని కుంకుమార్చన చేసుకుని మీరు హాయిగా ఉంటే అప్పుడు మీ సంకల్పం నెరవేరుతుంది అని స్వామి అన్నారు. మహాశక్తి యాగం సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసులు ట్రాఫిక్ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. దాదాపు 100 మంది పోలీసు సిబ్బందితోపాటు శ్రీపీఠం వాలంటీర్లు సహాయ, సహకారాలతో పగడ్బందీగా ట్రాఫిక్ నియంత్రణ జరుగుతోంది. శ్రీ లలిత సంగీత కచేరి, కేరళ డప్పు కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచా యి. మహాశక్తి యాగానికి వచ్చిన వారందరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్న ప్రసాద ఏర్పాట్లు స్వయంగా స్వామీజీ పర్యవేక్షణలో జరిగాయి.

## కరాటే ఛాంపియన్ షిప్ విజేతలకు మంత్రి దుర్గేష్ చేతుల మీదుగా పతకాలు





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ఒంగోలులోని పర్వతారెడ్డి ఆనంద్ మినీ స్టేడియంలో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీలలో వివిధ కేటగిరిలో అండర్ 10, 14,17 ,19 గోల్డ్ మెడల్ సాధించిన కె.శ్రీ లాస్య, కె.భవిష్య,టీ.శ్రీ గణేష్, పి.పూజ, ఎన్.శ్రీలక్ష్మీ లత,కె.లక్ష్మీ భవానిబీ సిల్వర్ మెడల్ సాధించిన బి. ఏంజిలరిబిక, ఏం.జాన్ మలాకి ,మరియు బ్రాంజ్ మెడల్ సాధించిన కె.చర్విక్ రోషన్ ఎ.జి.వికాస్ నారాయణ, జె.వీరదుర్గశశాంక్, జె.నవ్య శ్రీ లక్ష్మీ దుర్గ లకు సోమవారం మంత్రి కందులు దుర్గేష్ చేతుల మీదుగా మెడల్స్ వేసి సర్టిఫికెట్స్ ఇచ్చి సత్కరించారు. ఒంగోలు ఐపీఎస్ ఏ ఆర్ దామోదర్ రావు, టౌన్ డిఎస్పి ఆర్. శ్రీనివాసరావు,టూ టౌన్ ఎం.శ్రీనివాసరావు, మాస్టర్ పిల్లి అరుణ్ కుమార్, జనసేన నాయకులు ఎం.నాగరాజుమరియు విద్యార్థిని విద్యార్థులను విజేతలను అభినందించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ దేవస్థానం నందు ప్రారంభమైన శరన్నవరాత్రులు



**- పార్థీవేశ్వరునికి రుద్రాభిషేకం**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రులు సోమవారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా మరిడమ్మ అమ్మవార్కి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం మొదటి రోజు శ్రీ పార్థీవేశ్వరునికి రుద్రాభిషేకం వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం పర్యవేక్షణలో పెద్దాపురం మండలం, కొండపల్లి గ్రామానికి చెందిన శ్రీ విజయదుర్గ మహిళా భజన సమాజం (అరిగెల కనకయ్య బృందం) భజన నిర్వహించారు. అనంతరం భజన సమాజం సభ్యులను, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులను దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదుల రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ, సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం, ఇనుగంటి రామకృష్ణ, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీలు గడపా శివబాబు, పచ్చిపాల ప్రసాదరావు, కోశాధికారి పంచాది రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు పోతుల వీరన్న చౌదరి, మావిరెడ్డి నెహ్రూ, వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు (జమ్మి), కామన స్వామి, డైరెక్టర్లు గుర్రం అప్పన్న దొర, కొత్త శ్రీను, సంఘ పర్యవేక్షకులు కవిశేఖర నీలం శ్రీను, కన్వీనర్ ఉల్లి సత్యనారాయణ, దువ్వా అచ్చారావు (వాసుదేవ్), మజ్జి వీరబాబు, నరేంద్రపురం పెదకాపు, కూనిరెడ్డి ప్రభాకరరావు, నూకరాజు, మహిళా భజన సమాజం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గోరింటలో స్వస్త నారీ-స్వసక్త పరివార్ అభియాన్



**- పాల్గొన్న సర్పంచ్ నేరీకుమారి, ఎంపిటిసి సతీష్**

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో సోమవారం పులిమేరు పిహెచ్‌సి పరిధిలో డాక్టర్లు దీపిక, శ్రావణి, భరత్, సురేష్‌ల ఆధ్వర్యంలో స్వస్త నారీ-స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ పచ్చిపాల నేరీకుమారి సత్తిబాబు, ఎంపిటిసి పచ్చిపాల సతీష్‌లు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ మహిళ ఆరోగ్యకరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన మహిళలు వల్ల కుటుంబం ఆరోగ్యవంతంగా ఉంటుందని, కావున ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. దీనికి ముందుగా స్వస్త నారీ-స్వసక్త పరివార్ అభియాన్ ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల దొరబాబు, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, 104 సిబ్బంది, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## లోక కళ్యాణ్ మేళాపై అవగాహన



**పెద్దా పురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాల సంఘ పరిధిలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకా ంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మెప్మా సిఎంఎం జి.భ్రమరాంబ అధ్యక్షతన సోమవారం మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనం నందు లోక కళ్యాణ్ మేళాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొని మాట్లాడారు. సిఎంఎం భ్రమరాంబ తెలుపుతూ లోక కళ్యాణ్ మేళా 2.0 పథకం ద్వారా వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారాలు చేసుకునేవార్కి రూ.10వేల నుండి 50వేల వరకు రుణాలు అభిస్తాయని, ప్రస్తుతం 15వేలు తీసుకున్నవార్కి 25వేలు, 25వేలు తీసుకున్నవార్కి 50వేలు ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు బ్యాంక్ మేనేజర్లు, పోస్టల్ సిబ్బంది, ఫుడ్ సేఫ్టీ అధికారులు, మెప్మా సిఓలు శ్రీదేవి, నర్గీస్, ఆర్‌పిలు, వీధి వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

## ‘శ్రీ రాజరాజేశ్వరి’ అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



**-విశేష అలంకరణలో పురుహుతికా అమ్మవారు**
**-పవన్ కళ్యాణ్ తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** దేవీ నవరాత్రి మహోత్సవాల సందర్భంగా... ప్రముఖ పుణ్యక్షేత్రం పాదయాక్షేత్రంలో రాజరాజేశ్వరి అమ్మవారు “ శ్రీ రాజరాజేశ్వరి” అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. విశేష అలంకరణలో పురుహుతిగా అమ్మవారు భక్తులను అనుగ్రహించారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు పవన్ కళ్యాణ్ పూర్తిగా అమ్మవారికి పట్టు వస్త్రాలు పంపించారు. పవన్ కళ్యాణ్ పంపించిన పట్టు వస్త్రాలను పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే, జనసేననాయకులు పెండెం దొరబాబు ఇతర నాయకులతో కలిసి అమ్మవారికి సమర్పించారు. ఆలయ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వహణధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో బ్రహ్మశ్రీ ద్విభాష్యం సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో వేదపండితులచే పాదగయా క్షేత్రంలోదసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.

# జిల్లా స్థాయి PGRS కార్యక్రమంలో 178 అర్జీలు స్వీకరణ



-తొలిసారిగా జిల్లా కలెక్టర్ హోదాలో పిజిఆర్ఎస్‌కు హాజరైన కీర్తి చేకూరి
-విభాగాల వారీ అర్జీలు స్వీకరణ & వ్యక్తిగత బాధ్యతతో ఫిర్యాదుల పరిష్కారం చేపట్టాలి
-టోల్ ఫ్రీ 1100 నుంచి అర్జీల స్థాయి తెలుసుకునే అవకాశం
-సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు, ప్రజలు అప్రమత్తతతో వ్యవహరించాలి-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జవాబుదారీతనం కలిగిన పౌర సేవలు అందించే క్రమంలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లో పిజి ఆర్ ఎస్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి హోదాలో తొలిసారిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా డివిజన్ మండల సచివాలయ స్థాయిలో పిజిఆర్ఎస్ నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన అర్జీల పరిష్కారం చూపే దిశలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి వ్యయ ప్రయాసలకి లోనూ కాకుండా ఇంటి వద్దనే ఉండి తమ సెల్ ఫోన్లు ద్వారా 1100 టోల్‌ఫ్రీ నంబర్ ఫోన్ చేసి తమ అర్జీల స్థితి తెలుసుకునే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ శానిటేషన్ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకూడదన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. వాటర్ ట్యాంకుల శుభ్రత, చెత్త నిల్వలు తొలగింపు వంటి చర్యలను పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ లను చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పిజిఆర్ఎస్‌లో మొత్తం 178 దరఖాస్తులు స్వీకరించగా ద్వారా శాఖల వారీగా రెవెన్యూ (64 అర్జీలు), పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (35 అర్జీలు), పోలీసు (19 అర్జీలు), వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాలు (11 అర్జీలు), మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ (10 అర్జీలు), విద్యుత్, హౌసింగ్, పాఠశాల విద్య, వ్యవసాయం, జలవనరులు, ఐ సీ డి ఎస్, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్లు, పరిశ్రమలు మరియు వాణిజ్యం రవాణా, రోడ్లు మరియు భవనాలు, పర్యావరణం, అటవీ, శాస్త్ర మరియు సాంకేతికత, మైనారిటీ సంక్షేమం తదితర శాఖల కి చెందిన 39 అర్జీలు స్వీకరించడం జరిగింది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వివిధ విభాగాలకు చెందిన అధికారులకి ఎండార్స్ చెయ్యడం జరిగింది.

# స్త్రీ సంక్షేమమే దేశానికి వెన్నెముక



- ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు
- మండల కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్త్ అభియాన్
- మహిళలకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ

ఎటపాక, మేజర్ న్యూస్ : స్త్రీ సంక్షేమమే దేశానికి వెన్నెముక వంటిదని, దేశ అభివృద్ధిలో మహిళా సాధికారత కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతి ఇంట్లో ఉండే స్త్రీ ఆరోగ్యంగా ఉండటం వలన ఆ కుటుంబానికి బలం చేకూరుతుందని ఎటపాక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు తెలిపారు. మహిళల ద్వారానే దేశంబలోపేతం అవుతుందనే ఉద్దేశ్యంతో ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17న ప్రారంభించి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండల కేంద్రంలో సోమవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నెల్లిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు హాజరై జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. మహిళలు, చిన్నారులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలపై ప్రధాని మోదీ చూపిస్తున్న కేర్‌కు ఇదే నిదర్శనం అని పేర్కొన్నారు.

బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంతోపాటు ఆరోగ్యం పట్ల వైద్యులు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక జడ్పిటిసి ఉబ్బా సుస్మిత, బిజెపి రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి మూడే సతీష్ కుమార్ నాయక్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్ కుమార్, సరిహద్దు వెంకన్న, పాలడుగు నవీన్, హెచ్.వి. సత్యవాణి, ఎం.ఎల్.హెచ్.పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి



కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీలోనే ఉంటూ చిల్లర రాజకీయాలు చేస్తున్న కొంతమంది నాయకులు తమ నాయకుడు బాబ్జిపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని దుగ్గన వీర మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలల క్రితం జరిగిన ఆస్తి తగాదాలో బాధితుల తరపున న్యాయం చేసేందుకు దుగ్గన బాబ్జి నిలబడితే దానిని సాకుగా చూపి ఆయన్ను రాజకీయంగా బద్నాం చేద్దామని తమ పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని వీర మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా తమ అభిమాన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్న జనసేన గెలుపుకు మేము చేసిన ప్రయత్నాన్ని గుర్తిస్తారని జన సైనికులకు వీర మహిళలకు అండగా నిలిచి పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తారని ఇప్పటికి కూడా అదే మాట మీద నిలబడి ఉన్నామని వారు తెలిపారు. పవన్ కళ్యాణ్ బాధితులు తరపున ఆయన ఏ విధంగా పోరాడుతారో చూసే తామంతా జనసేనకు వచ్చి ఈ పార్టీలో ఉన్నామని ఇది జనసేనలో అధికారం అనుభవిస్తున్న ప్రతి ఒక్క నాయకుడు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. జనసేన పార్టీలోని నాయకులు కొంతమంది తమ స్వలాభం కోసం రాత్రులు వైసిపి తోను పగలు జనసేనలోనూ ఉంటూ తమ పబ్బం గడుపుకునే కొంపల్లి సత్య వంటి మహిళలను ప్రోత్సహించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. ఇటువంటివారిని ప్రోత్సహిస్తున్న నాయకులు వత్తాసు పలకడం వల్ల జనసేన పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని, కేవలం ఇదే ఆవేదన తప్ప వేరే ఆలోచన తనకు లేదని బాబ్జి అన్నారు. నష్టపోయిన బాధితుల తరపున పోరాడమే తమ తప్పయితే చెప్పాలని అన్నారు. దుగ్గన బాబ్జిపై జరుగుతున్న రాజకీయ కుట్రలో భాగమే తప్ప వేరేదీ లేదని వీర మహిళలుగా తాము చెప్తున్నామని రాయుడు దుర్గ, బట్టు లీల, బోడపాటి మరియా తదితరులు ఈ విషయాన్ని ఖండించారు.

## ఎటపాకలో స్వస్థనారి సశక్త పరివార్ అభియాన్ క్యాంప్



ఎటపాక, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాకలో నెల్లిపాక డాక్టర్ దుర్గాప్రసాద్ అధ్యక్షతన స్వస్తి నారి సశక్త పరివార అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఎటపాకలో వైద్య శిబిరం నిర్వహించి మహిళలు గర్భిణీలో బాలింతలకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారులు ఆరోగ్యంపై పలు సూచనలు ఇచ్చారు. మహిళలు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆరోగ్యవంతమైన మహిళలతో ఆ కుటుంబం బలమైనదిగా ఎదుగుతుంది అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గర్భిణులు తప్పనిసరిగా ఆసుపత్రిలో ప్రసాదు చేయించుకోవాలని, దీంతో తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారన్నారు. గర్భిణులకు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని సూచించారు. క్యాన్సర్ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మూడు వారాలకు దగ్గు ఉంటే తప్పకుండా క్షయపరీక్ష చేయించుకోవాలనీ సూచనలు ఇవ్వడం జరిగింది. క్యాన్సర్ లాంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గాప్రసాద్, స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు, బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూడే సతీష్ కుమార్ నాయక్, జడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, టీడీపీ యువ నాయకులు పాటి సంపత్, టీడీపీ నాయకులు నవీన్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకన్న, మరియు హెచ్.వి.సత్యవాణి, యం.ఎల్.హెచ్.పి లు, ఎ.యన్.యం లు, హెల్త్ అసిటెంట్ మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి సోమవారం రాజమండ్రికి చెందిన కంకటాల సుబ్రహ్మణ్యశ్వరరావు, లక్ష్మి సుందరి దంపతులు రూ.లక్ష విరాళాన్ని రావులపాలెం మండలం, కొమ్మరాజులంకకు చెందిన సత్తి కుమారి, వారి కుటుంబ సభ్యులు రూ.25,116లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, సూపరిన్టెంట్ రాంబాబు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆదిత్య యూనివర్సిటీలో ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు



గండేపల్లి,మేజర్‌న్యూస్ : సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో ఉద యం 7 గం 58 నిమిషాలకు కలశ స్థాపనతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. పూజా కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు లక్ష్మీ రాజ్యం, శేషారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ది.29– మూలా నక్షత్రం, అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా సరస్వతీ అవతారం, మూలపూజ.30 దుర్గాష్టమి, దుర్గహోమం. వచ్చే నెల01 మహర్నవమి, విశేష పూజలు ది.02 విజయదశమి, విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించ బడతాయి అని ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ తెలిపారు.

భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కావాలనికోరారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతల కుటుంబ సభ్యులతోపాటు ఆదిత్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.